Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation

ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ

# "ఆందోళనలను" అధిగమించుట

## సమాధానము వెదుకుట - దేవున్ని కనుగొనుట




Rev. Paul Bucknell U.S.A.

# శుద్ధ హృదయము

# THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

## దైవ జనుడు

## విషయసూచిక

శుద్ధ హృదయము విభజింపబడినది కాదు

మన హృదయముపై అవగాహన మరియు శుద్ధ హృదయ అన్వేషణ

శుద్ధత యొక్క మహిమ - దేవుని చూచుట

శుద్ధ హృదయమెందుకు

అవిశ్వాసి యొక్క హృదయము

నూతన హృదయమును పొందుట

విశ్వాసి యొక్క హృదయము

శుద్ధ హృదయము కలిగియున్నామా?

విభజింపబడిన హృదయము

కఠిన హృదయము

కలవర పెట్టబడుట

రచయిత :

రెవ. పాల్ బక్‌నెల్ USA

అనువాదకులు :

డి. గోపి కృష్ణ

విజయనగరం

# శుద్ధ హృదయము విభజింపబడినది కాదు

**(మన జీవితమునందు ప్రతి విషయమును జీవముగల దేవునికి సంపూర్తిగా సమర్పించుట)**

**"హృదయ శుద్ధిగల వారు ధన్యులు, వారు దేవుని చూచెదరు" ( మత్తయి 5 : 8)**

మనము గ్రహించినా, గ్రహించ లేక పోయినా మన జీవితములలో ప్రతి విషయములో మనము దేవుని మహిమ చుట్టు తిరుగుచుండెదము. ఉదాహరణకు మనము సూర్యునిపై దృష్టి పెట్టనవసరం లేద. కాని సూర్యుడు మనలను ప్రభావితము చేయుచున్నాడు. అలాగుననే మనము దేవుని యందు నిలకడగా యుండనప్పటికీ దేవుని గొప్పదైన మరియు మహిమకరమైన ప్రభావము మనపై ప్రసరించుచున్నది. కాని మనము సంతృప్తిచెందుట లేదు. మన దేవుని "ఎరుగుటకు ముందుకు సాగే ప్రయత్నమే "పరిశుద్ధత"

హృదయ శుద్ధి అనేది మన జీవితాలను, హృదయపు స్థితులను పరిక్షించు కాని పరిశుద్ధమైన క్రియలను చేయుటయే, దేవుని యందలి భయము మన ప్రవర్తనను మార్చును. కాని హృదయ శుద్ధి అనేది మన హృదయమును వినియోగించుతోను విధానమును వివరించును. చక్కని పరిశోధన ఎదనగా ఒకనిహృదయము కనపరచే అవిధేయత వాని బలహీనతలను బయట పెట్టును. అపవాది ఈ బలహీనతలను ఎరుగును. వాడు మన అనుమానాలను ఎరుగును. వాడు వెంటనే మనలను శోధించడు. మనలను నాయకులుగా మరియు ఇతరులపై మంచి అధికారము కలిగి యుండువారము చేసి అప్పుడు శోధించును.

దేవుని కృప వలన మనము శుద్ధ హృదయము గలవారమగుదమని చాలా మంది గ్రహించరు. ఏలయనగా ఆయన మన హృదయములను విస్తరింపజేసి మన జీవితములలో లోపములు తొలగించు కొనుటకు సహకరించును. మనలో చాలామంది యిటువంటి శుద్ధ హృదయమును పొందలేకపోవుట ఎంత దురదృష్టకరము.

శుద్ధ హృదయమును పొందుట, స్వతంత్రతను పొందుట మరియు దేవుని చూచుట ఎట్లో మనము గ్రహింపవలెను. ఈ నవీన యుగము కలవరముతోను, భ్రమలతోను నిండియున్నది. దీనిని మనం వినోదమని పిలచుచున్నాము.

### శుద్ధ హృదయమునకు నిర్వచనము :

అత్యున్నతముగా దేవుని ప్రేమించుట అనే ముఖ్యమైన పరిచర్య చేయుట ద్వారా కలవరమును లేదా భ్రమలను ఉపేక్షించు భక్తి గల హృదయము పొందగలము.

| శుద్ధ హృదయము | | విషయ వివరణ |
|---|---|---|
| శుద్ధ హృదయమును వెదకుట | : | దేవుడు హృదయమును చూచుచున్నాడు. |
| శుద్ధ హృదయమునకు బహుమానం | : | దేవుని మహిమను చూచుటకు వివిధ పర్వత శిఖరములను అధిరోహించుట. |
| శుద్ధ హృదయపు ఆవశ్యకత | : | దేవుడు తన మహిమను మానవునికి దూరముగా ఎందుకు ఉంచియున్నాడు. |
| అవిశ్వాసి యొక్క హృదయము | : | మన హృదయములలో ఉన్న తప్పిదమేమిటి? |
| నూతన హృదయపు ఆవశ్యకత | : | నూతన హృదయమును కనుగొనుట. |
| విశ్వాసి హృదయము | : | మనము క్రైస్తవుమగుటకు మన హృదయములకు ఏమి సంభవించెను. |
| మన కళంకిత శుద్ధత | : | మనకు నూతన హృదయముంటే మనకెందుకీ సమస్యలు? |
| విభజింపబడిన హృదయము | : | మనము హృదయపు ఆంక్షలను ఎట్లు ఎరుగుదుము? |
| శుద్ధ హృదయనమునకు పరీక్ష | : | ఒకచిన్న పరీక్ష |
| కఠిన హృదయము | : | కాల్చివేయబడుటకు గొప్ప కారణమేమి? |
| చక్కగా ముగించుట | : | మన సమాధానము |

# మన హృదయంపై అవగాహన మరియు శుద్ధ హృదయ అన్వేషణ




శుద్ధ హృదయమును పొందుటకు మనము దానిని వెతక వలెను. దానిని కోరుకొనవలెను. శుద్ధముగా నుండుటకు ఆశపడవలెను. లేకుంటే శుద్ధ హృదయ విషయమై దేవుని బోధను మనము అలక్ష్యము చేయుటకు యిష్టపడుచున్నామని భావము.

కళంకములేని శుద్ధ హృదయమును పొందుటకు మనము గురి కలిగియుండవలెను. శుద్ధ హృదయము ఎటువంటి వేర్వేరు విభజనలు, ఉద్దేశ్యాలు మరియు కారణాలు కలిగియుండదు. అంతేకాక కలవరము చెందదు.

మన ముఖ్య అభిరుచి దేవుడు మాత్రమే అయివుండుటకు దేవుడు మనలను ఏర్పరచెనని మనము గ్రహింపవలెను. అట్టి మనస్సు కొదువైన యెడల అది పాపము మరియు తిరుగుబాటు అగును. దేవుని నుండి మనలను ఏది వేరుచేసినా అది విగ్రహారాధనగును.

హృదయ శుద్ధి మన బాహ్యకరమైన యిష్టాయిష్టాలను మరియు అభిరుచులను అధికమించును. చాలా మంది సేవకులు మరియు తల్లి దండ్రులు తమను వెంబండించు వారి క్రియలను సరిచేయుటతో సంతృప్తి చెందెదరు. కాని దేవుడు హృదయమును చూచును.

"యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. అతని రూపమును అతని ఎత్తును లక్ష్యపెట్టకుము. మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతనిని త్రోసివేసి యున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" ( 1 సమూయేలు 10:7)

ఎవరు హృదయమును గూర్చి తెలుసుకొనగలరు లేద పరిశోధించగలరని మనము ప్రశ్నించుకొనలవలసి యున్నది. "బాలుని హృదయములో మూఢత్వము స్వాభావికముగా పుట్టును" సామెతలు 22:15 నందు చెప్పినుట్ల మనం బాల్యం నుండి మన హృదయములలో మూఢత్వమును కలిగియున్నాము. మన హృదయములలో మూఢత్వమను కలిగియున్నాము. మన హృదయములను దేవుడు మాత్రమే బాగుగా ఎరియున్నాడన్నది. నిజము!

"నీ మార్గములలో నడుచుచుచున్నట్లుగా వారి వారి హృదయములను ఎరిగియున్న నీవు వారి సకల ప్రవర్తనకు తగినట్లు ప్రతిఫలము దయచేయుదువుగాక. నీ ఒక్కడివే మానవుల హృదయమును ఎరిగిన వాడవు గదా!"
( 2 దిన 6 : 39).

"హృదయము అన్నిటికంటే మోసకరమైనది అది ఘోరమైన వ్యాధిగలది. దానిని గ్రహింపగలవాడెవడె
( యిర్మి 17:9).

దేవుని ఆత్మ కార్యము వలన ఆయన పిల్లలముగా కొంత వరకు మనం పవిత్రులుగా చెప్పవలసియున్నది. "ప్రియులారా మన హృదయము మన యందు దోషారోపణ చేయని యెడల దేవుని యెదుట ధైర్యముగలవారమగుదము"
( 1 యోహా 3 : 21).

దేవుని కొరకైన హృదయమును పొందుటకు మరియు కొనసాగించుటకు మనము నిరాశ చెందినవారయమయితే " వారు పూర్ణహృదయముతో నా యొద్దకు తిరిగి రాగా వారు నా జనులగునట్లును నేను వారి దేవుడునగునట్లును నేను యెహోవానని నన్నెరుగు హృదయమును వారికిచ్చెదను" (యిర్మీ 24:7) అని దేవుడు చెప్పుచున్నాడు.

# శుద్ధత యొక్క మహిమ : దేవుని చూచుట




ఉన్నత స్థలములలో
దేవుని కలుసుకొనుట

మనము దేవుని చూడాలని ఆశిస్తాము. మన హృదములు శుద్ధమైనవైతే దేవునిని చూడగలము. ఎవరైతే దేవుని రాజ్యమును మరియు దేవుడు చూచుట విషయంలో దృష్టి యుంచరో వారు లోక సంబంధులు వారి నిరీక్షణ మరియు నమ్మకాలు భూమిపై యున్నవాటి యందుండును. ఎవరైతే ఐహిక విచారములనుండి తొలగి హృదయములను శుద్ధి చేసుకుందురో వారు దేవుని కనుగొనుటకు మరియు గ్రహించుటకు జీవము కల్గినవారై సంపూర్ణులై యున్నారు. పర్వత అనుభవములు అనే వాక్య భాగములు దేవుని సమీపించుట అనే మహిమకరమైన విషయములను వివరించుచున్నవి.

**వాక్య భాగములు :-**

1. **సీనాయి పర్వతము - నిర్గమ 33 : 13-23**
2. **సీయోను పర్వతము - హెబ్రీ 12 : 22-29**
3. **యెషయా యొక్క దర్శనము - యెషయా 6 : 1-8**
4. **యెహెజ్కేలు యొక్క దర్శనము - యెహె 1: 1-14**
5. **దానియేలు యొక్క దర్శనము - దానియేలు 7 : 9-14**

ఈ అయిదు విషయములు మాత్రమే కాకుండా యేసు తాను రూపాంతరము నందుట మరియు పునరుత్థానము లేదా ప్రకటన 1వ అధ్యాయములో యేసు క్రీస్తు యొక్క మహిమకరమైన దర్శనము చూడగలము. ప్రకటన 4-5 నందు ఆయన సింహాసన దర్శనము భయము కలిగించును.

అటువలె మనలను ప్రోత్సాహించుటకును, బుద్ధి చెప్పుటకును మరియు మన దృష్టి దేవునిపై నిలుపుటకును అనేక వాక్యభాగములు గలవు.

"మీరు క్రీస్తుతో కూడా లేపబడిన సారైతే పైనున్న వాటిని వెదుకుడి. అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటి మీదనేగాని భూ సంబంధమైన వాటి మీద మనస్సు పెట్టుకొనకుడి" (కొలస్సీ 3: 1-2)

వాక్య భాగములు - ప్రకటన 22 : 10-11, 2 థెస్సలో 1: 9-12, 1 యోహాను 3 : 1-3.

భవిష్యత్తులో దేవుని చూడాలనే మన ఆకాంక్ష ప్రస్తుతము ఆయనను గ్రహించుటకు మరియు ఆయనవలె నుండుటకు నడిపించు శక్తిగా యుంటుంది. దేవుడు తన మహిమ స్వరూపమును కనపరచవలెనని ఆశిస్తున్నాడు.

"తొట్రిల్ల కుండ మిమ్ములను కాపాడుటకును తన మహిమ యెదుట ఆనందముతో మిమ్ములను నిర్దోషులనుగా నిలువబెట్టుటకును శక్తిగల మన రక్షకుడైన క్రీస్తు ద్వారా మహిమయు, మహత్యమును, ఆధిపత్యమును, అధికారమును

# శుద్ధ హృదయమెందుకు?

దేవుడు గొప్పవాడైనా ప్రతి ఒక్కరు ఆయనను ఎందుకు చూడలేకయున్నారు? అని అపహాసకులు మరియు అజ్ఞానులు ప్రశ్నిస్తారు. కేవలం హృదయశుద్ధి గలవారు దేవుని చూచెదరని యేసు చెప్పెను. యేసును తన మహిమ కనపరచుటకు ఒక సూచక క్రియను చూపలేదు. అంతేకాక ఆయన చుట్టునుండు వారిని కూడా పరిసయ్యులు చూడలే యుండిరి. దేవుని మహిమ మరియు ప్రేమ అన్న వారందరికి కొరకే కాని వారు గ్రుడ్డివారివలె చూడలేక యున్నారు. గ్రుడ్డివారు వెలుగును గ్రహించుటకు వారికి దృష్టి జ్ఞానము లేదు. అలాగుననే శుద్ధహృదయము లేనివారు దేవుని ప్రసన్నతను చూడలేరు.

ఒకడు శుద్ధమైన హృదయముతో దేవునిని చూడాలనుకొనుట వెఱ్ఱితనము. దుష్ట హృదయముగలవారు అనేకులు దేవుని సమీపించుటను గూర్చి వాక్య భావములు గలవు. అలా ప్రయత్నించిన వారికి ప్రతి సందర్భమునందు తీర్పు వచ్చెను. ప్రతీ సారి గొప్ప భయము వారి హృదయములను పట్టెను. దేవుడు తన మహిమను దాచుకుంటే అది కేవలం అతని గొప్ప కనికరము వలన దాచుకుంటున్నాడు. ఆయన తనకు తానుగా చీకటి అయిన కన్నులకు (రోమా 11:10) అంధకార హృదయమునకు ( రోమా 1:21) మరియు అంధకారమనస్సులలో (ఎఫెసీ 4:18) దాగి యుంటున్నాడు. దేవుడు నిజానికి తన్నుతాను దాచుకునే వాడు కాదు. మానవుడే ఆయనను చూడలేకయున్నాడు.

**మానవుడు ఎందుకు చూడలేక యున్నాడు ?**

మానవుడు వెదుకునది దేవుడు అనుగ్రహించును. మానవుడు దేవుని వెదుకుట లేదు. మానవుడు లోకమనే బురదతో సంతృప్తి చెందుతున్నారు కాని దేవుని మహిమార్థమైనది ఆశించుట లేదు.

మనుష్యుడు తన నీచమైన జీవన విధానమును కొనసాగించుటకు ఉద్దేశ్యపూర్వకముగా దేవుని తొలగించు చున్నాడని గ్రహించవలసియున్నది.

**క్రైస్తవుని గూర్చి ఏమిటి ?**

క్రైస్తవేతరుల కొరకు యేసు ధన్యతలను చెప్పలేదు. వాటిని క్రైస్తవులు కూడా అన్వయించు కొనవలసియున్నది.

1. **క్రైస్తవులందరూ హృదయమునందు శుద్ధిగలవారు కారు**

దీనిని అనుభవం ద్వారా కాకుంటే సత్యము ద్వారా గ్రహింపవలెను. కొందరు క్రైస్తవులు పాపముతో పిల్లి తన పంజాతో ఎలుకతో ఆడుకున్నట్లు ఆడుకుంటున్నారు. వారు దేవుని బిడ్డలు అయినా కొన్ని విషయములలో వారి జీవితాలను లోకముతో సమ్మితింపజేసుకొనుచున్నారు. ఇలాంటి అపవిత్రత వారిని పరిశుద్ధత నుండి దూరపరచును. క్రైస్తవనాయకులైనా కాకపోయిన ఇలాంటి వారు దేవుని ఎరుగుదుమని చెప్పి వారి జీవితములలో పాపమును కలిగియుండి తమ్మును తాము మోసపరచుకొనుచున్నారు.

2. **క్రైస్తవులు తమ పాపమును దాచుకొనును.**

ఆశించిన దానిని పొందెదరుగాని ఆశించనిది ఇవ్వబడదు.

పవిత్రమైనది ఆశించనివారికి లేదా అలాంటి విషయములను గ్రహించలేనివారికి ఇచ్చుట వెర్రి తనమని యేసు చెప్పెను " పరిశుద్ధమైనది కుక్కలను పెట్టకుడి. మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి. వేసిన యెడల అవియొక వేళ వాటిని కాళ్లతో తొక్కి మీ మీద పడి మిమ్మును చీల్చివేయును" (మత్తయి 7:6) అని ఉపమానరీతిలో వివరించెను.

# అవిశ్వాసి యొక్క హృదయము




దేవుడు మన ఆత్మీయ హృదయ వైద్యుడు. మన హృదయము యొక్క అభిప్రాయములను మరియు వాటి విభజనల గూర్చి మనము తెలిసికొనలేని విషయములను బయలుపరచుటకు ఆయన సహకరించెను. చాలా మంది క్రైస్తవులు దేవునియందు ఆనందించుట కష్టముగా భావించెదరు. ఎందువలననగా వారు ఎంత నిరాశతో దేవుని వెదుకుచున్నారో వారు గ్రహించుట లేదు. మనము ఆత్మీయముగా చనిపోయినవారమని లేఖనములు చెప్పుచున్నవి.

"మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతోకూడా బ్రతికించెను. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి ఈ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి" ఎఫెసీ 2: 1-2).

హృదయమును గూర్చి తెలియజేయుటలేదని తెలియుచున్నది. మనము చనిపోయినవారమని చెప్పుచున్నది. దీని భావమేమనగా మనము అవిశ్వాసులుగా ఆత్మీయ విషయములకు స్పందించకుండునట్లు మన హృదయములలో జీవము లేదని తెలియజేయుచున్నది. అనగా మనకు దేవునిపై ప్రేమ లేనట్లే అంతేకాక ఎఫెసీ పత్రిక నందు పౌలు అంధకారమైన లేదా కఠిన హృదయమును గూర్చి చెప్పుచున్నాడు. అట్టి వారు ఆత్మీయ విషయములను గ్రహింపలేరు. "కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరు ఇక మీదట నడుచుకొనవలసినదని ప్రభువునందు సాక్ష్యము ఇచ్చుచున్నాను, వారైతే అంధకారమైన మనస్సుకలవారై తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానము చేత దేవుని వలన కలుగు జీవములోనుండి వేరుచేయబడినవారై, తమ మనసునకు కలిగిన వ్యర్థతను అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారై ఉండి నానా విధమైన అపవిత్రతను, అత్యాశతోను జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. (ఎఫెసీ 4 : 17-19)

మన హృదయము భ్రష్టత అనే వలలో చిక్కుకొని యున్నది. అట్టి మనస్సు మనకు పాపమును కలుగజేయును. యోహాను ప్రాచీన స్వభావము కలుగజేయు మూడు రకముల పాపములను గూర్చి చెప్పుచున్నాడు.

"లోకములో ఉన్నదంతయూ అనగా శరీరాశయు, నేత్రాశయు మరియు జీవపు డంబమును తండ్రి వలన పుట్టినవి కావు అవి లోకసంబంధమైనవే ( 1 యోహాను 2 : 16).

"దూరాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధపు సాక్ష్యములు, దేవ దూషణలు, హృదయములోనుండియే వచ్చును" (మత్తయి 15:9) వాటిని కలుగజేసే హృదయమును యేసు స్పష్టంగా దూషించుచున్నాడు.

"శరీరకార్యములు స్పష్టమైయున్నవి అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు,విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనివి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము యిట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" అని ( గలతీ 5 : 19-21) నందు పౌలు విశదపరచెను.

పై లేఖనములందు హృదయమునకు ప్రతిగా శరీరము అని యివ్వబడినది. యేసు మరియు పౌలు ఒకే వివరణను యిచ్చుచున్నారు. కాని హృదయము అని, పౌలు శరీరమని రెండు పదములను వాడిరి. ఈ రెండింటి వ్యత్యాసము గమనించినట్టైతే మన హృదయము యొక్క పాపపు స్థితిని వివరించునపుడు హృదయము అనే మాటకు శరీరమనే మాట సరిపడును అలాగుననే నూతన హృదయము యొక్క ఆత్మీయ ప్రభావమును గూర్చి అయితే ఆత్మ అను మాట సరిపడునని గమనించవలెను.

మనం ప్రాచీన స్వభావమును విడిచిపెట్టుట విషయములో నిశ్చయత లేని వారమైతే ఆయన పిల్లలముగా ఆయన గొప్ప కృపను పొంద లేని వారముగా మరియు మన క్రైస్తవ జీవితములలో వెనుదిరుగు వారముగా నున్నాము.

# నూతన హృదయమును పొందుట

క్రైస్తవ హృదయములలో మార్పు లేకుంటే క్రైస్తవత్వానికి మరియు ఇతర మతాలకు వ్యత్యాసమేమీ లేదు. నూతన హృదయము దిద్దుబాటు మరియు పోలియుండుటను వివరించుచున్నది. కాని క్రీస్తు యొక్క క్రియలు మరియు మాటలు వేరొక విధముగా ఆలోచించుటకు కారణమగుచున్నవి.

నికోదేమును జ్ఞాపకము చేసుకుంటే యేసు నికోదేముకు మరలా జన్మించవలెనని చెప్పెను. నికోదేము యెరూషలేమునందు ఆస్తి, గౌరవము మరియు అధికారము కలిగియున్నను తనకు నూతన జన్మ కావలసి వచ్చెను. అతడు నూతన జీవితమును మరియు నూతన హృదయమును కోరుకొనెను. సాంప్రదయా క్రైస్తవత్వము అనగా నూతన జన్మ (జీవము) లేని క్రైస్తవత్వము వంటింది. అట్టి క్రైస్తవులు శక్తి లేని బోధ చేయుదురు. వారు అంతరంగమందు లోక సంబంధులై బాహాటముగా క్రైస్తవత్వమును కనపరతురు. ఇలాంటి క్రైస్తవత్వముతో లోకము నిలువనేరదు. ఇలాంటి క్రైస్తవులు తాము దేవుని కొరకు జీవిస్తున్నామని చెప్పుకొని తమ కొరకు మాత్రమే జీవించెదరు ( న్యాయా 10-16) యిలాంటి క్రైస్తవులు లోకములోయున్న వాటిని పొందుటకు పరుగులిడెదరు.

ఆత్మీయ విషయమై ఆలోచిస్తే యేసు నికోదేముకు నూతన హృదయమును పొందుట కొరకు చెప్పెను. యేసు నూతన జీవితమ నూతన అభిరుచులుతో నుండవలెనని సూచించుచున్నాడు. పాత నిబంధనలో హృదయపు సున్నతి అనబడెను.

"తన్ను ఎందరు అంగీకరింతురో వారికందరికీ అనగా తన నామమందు విశ్వాసముంచు వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారే గానీ, రక్తమువలనైనను, శరీరేచ్ఛల వలనైననూ, మనుషేచ్ఛలవలననైననూ పుట్టిన వారు కారు" (యెహాను 1:12-13) దేవుని ప్రేమింపలేని హృదయముతో కూడిన మతము మరియు ఆరాధన మన ప్రాచీన స్వభావము నుండి వచ్చునది. అట్లయితే యింకా మనలను మనమే ప్రేమించుకుంటున్నట్లు అగును. దీనికి మోషే సీనాయి పర్వతముపైకి ధర్మశాస్త్రము కొరకు ఎక్కుట అనేది మంచి ఉదాహరణ మోషేగాని లేదా దేవుని కొరకైన తన ఆలోచన లేకుండా ఇశ్రాయేలీయులు ఒక ఎద్దు రూపమును తయారు చేసుకుని వారి ఆత్మీయ ఆనందమును తీర్చుకొనిరి.

దేవుని వెంబడించుటకు మనకు శుద్ధ హృదయము కావలెను. నూతన హృదయము పొందుటకు మొదటి మెట్టు క్రొత్తగా జన్మించుటయే. నూతన జీవము ద్వారా మనము నూతన హృదయమను పొందగలము. దేవుని విషయములలో మన హృదయములు మార్పు చెందుతున్న సమయాలను గుర్తించగలుగుతున్నామా? హృదయములలో లోతుగా దేవుని కొరకు ఎదురుచూచుచున్నామని చెప్పగలుగుతున్నమా? పాపముతో పోరాడుచున్నామా? అని పరిశీలించుకొనుట మాత్రమేకాక యింకా లోతుగా పరిశీలిస్తే దేవుని వెదుకుటను ఆశిస్తున్నామా? అన్నది పరిశీలించు కొన వలెను. ఒక వేళ ఆశించకపోతే దేవుని యొద్ద నుండి నూతన హృదయమును పొందవలసి యున్నది.

జీవము లేకుండా మనకంటే చిన్నవారికి శిక్షణ నివ్వలేము లేదా వారితో మాట్లాడలేము నూతన జీవము లేకుండా నూతన జీవ సంబంధ విషయములను పొంద నాశించలేము. పునర్జన్మ క్రైస్తవుడు కాకుంటే నూతన జీవము, నూతన హృదయము కొరకు దేవుని వేడుకొనవలెను. పాపములను ఒప్పుకొని కనికరమును కోరుకొనవలెను. మన పాపముల కొరకు క్రీస్తు మరణించెనని విశ్వాసము కలిగి యుండుటకు వేడుకొనుము. నమ్ముట వలన పరిశుద్ధాత్మ నూతన హృదయము ద్వారా క్రియ జరిగించును. "శరీరము మూలముగా జన్మించినది శరీరమును, ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయై యున్నది" ( యోహాను 3 : 6).

# విశ్వాసి యొక్క హృదయము

మార్కు 12:30 నుండి శుద్ధ హృదయము పరిపూర్ణత కలిగియుండునని గమనించగలము. యేసు - పూర్ణాత్మ, పూర్ణ మనస్సు, పూర్ణ వివేకము మరియు పూర్ణ బలముతో అని స్పష్టము చేసెను. శుద్ధ హృదయము యొక్క భావము ఏమనగా అపవిత్రతను తొలగించుకొనుట లేదా దేవునిపై యుండే అపారమైన ప్రేమనుండి ఏదియు వేరుచేయలేనిదిగా మరియు ఏకాగ్రతను పాడుచేయలేనిదిగా నుండును.




శుద్ధ హృదయమును కలిగి యుండి ఆయనను సేవించుటకు దేవుడు మనలను ఏర్పరచెను. దేవుని సహాయము లేకుండా మనము శుద్ధ హృదయము పొందలేము. కాని దేవునియందు ప్రేమ చూపుటలో అశ్రద్ధ వహించి క్షమాపణ అడుగరాదు. అతని ప్రేమ మరియు విశ్వాస్యత ఏమాత్రమును తక్కువ కాలేదు. సమస్య మనతోనే యున్నది. ఏలయనగా దేవుడు శుద్ధ హృదయముల కొరకు కనిపెట్టుచున్నాడు.

రక్షణ పొందుట వలన పరిశుద్ధాత్మ నుండి నూతన హృదయమును పొందగలము. దేవునిపై ప్రేమ మనలను జీవింపజేయను. నూతన హృదయము దేవునికి అన్ని విధములుగా సేవించుటకు మరియు ప్రేమించుటకు ఆకాంక్షించును. అంతేగాక ఈ హృదయము ఇతరులపై ప్రేమను కనపరచును.

> "ఉపదేశ సారమేదనగా, పవిత్ర హృదయము నుండియు మంచి మనస్సాక్షి నుండియు నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే"
>
> ( 1 తిమోతి 1 : 5)

పాత నిబంధన గ్రంధము శుద్ధ హృదయమును హృదయ సున్నతి అను మాట ద్వారా స్పష్టము చేయుచున్నది. కఠినత్వము అనేది హృదయమును ఆవరించియున్న మంచిని మరియు ఆత్మీయతలనుండి వేరు చేయుచున్నదని గమనించవలెను. మనము లోకముతో నింపబడి యున్నవారము మనము ఆశిస్తేగాని ఈ లోకము దాటి ఏమి యుండునో చూడలేము. పరిశుద్ధాత్మ హృదయముపైయున్న పొరను తొలగించి హృదయములను ఆయన యెదుట తెరచుకొనునట్లు చేయుచున్నది మరియు ఆయనకు మరింత లోబడునట్లు చేయుచున్నది.

"కాబట్టి నీవు బ్రతుకుటకై నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను నీ దేవుడైన యెహోవాను ప్రేమించునట్లు నీ దేవుడైన యెహోవా తనకు లోబడుటకు నీ హృదయమునకు నీ సంతతివారి హృదయమునకును సున్నతి చేయును" (ద్వితి 30 :6)

నూతన హృదయము దేవుని ఆత్మ విషయములకు స్పందించును. దేవుని విషయములలో మన హృదయము సంధింపజేయుటకును మరియు వాటికి స్పదింపబడుటకును మరల్చబడెదము. నూతన జన్మనందు మన జీవితంలో దేవుని ఆత్మకలుగజేసుకొని పనిచేయును.

# శుద్ధ హృదయమును కలిగి యున్నామా?

## ఇంకా తప్పులు ఎందుకు చేస్తున్నాము?

శుద్ధ హృదయము కలిగి యుండువారు ఏక మనస్కులై యుందురు. దేవుడు తన రక్షణ ద్వారా నూతన హృదయమును దయచేయును కాని దానిని నూతన ఆత్మీయ హృదయము యొక్క హేతువు చేత జీవించుట అని నమ్ముచున్నాము. ఒకడు తనకు తానే మరణము నొందుట అని వినియున్నాము. కాని దాని అర్ధము గ్రహించలేక యున్నాము. ఈ విషయమై రోమా 6-8 మరియు గలతీ 5 నందు ముఖ్యమైన విషయములు బోధింపబడెను.

- దేవుడు మనకు అనుగ్రహించిన నూతన జీవము వలన కాక మన అభిప్రాయముల వలన జీవించలేమని గ్రహింపవలెను.
- అట్టివాటి వలన జీవించకూడదని నిర్ణయించుకొనుచున్నము. (మరణం పొందే సమయం ఇదియే)
- మన జ్ఞానం చేతను మరియు నూతన ఆత్మీయ హృదయపు ప్రేరణ వలన మరియు లేఖనముల వలన జీవించు చున్నామని నిర్ధారించి చెప్పాలి.

దేవుడు మనకు అనుగ్రహించిన నూతన హృదయమునకు ఒకడు సంపూర్తిగా ఏకీభవించి జీవించే ప్రాధాన్యతను శుద్ధ హృదయము తెలియజేయుచున్నది. అనగా మన స్వంత అభిప్రాయములు ఉద్దేశాలు మరియు ఆశలను కలిగి యుండుట అపవిత్ర హృదయమును సూచించు చున్నది.

విగ్రహారాధన కలిగి లేకుండుటే క్రైస్తవత్వం అని చాలా మంది క్రైస్తవులు భావిస్తున్నారు. ఇది సరికాదు. సరియైనది ఏమిటో గమనించినట్లయితే.

- క్రైస్తవేతరులుగా మనము ప్రాచీన స్వభావము (శరీరము) చేత బంధింపబడిన వారము - పాపమునకు దాసులము ( రోమా 6 : 20)
- మనము యిప్పుడు దేవుని విషయాలను ఆకాంక్షిచే నూతన హృదయమును కలిగియున్నాము (రోమా 6 : 10-11).
- ప్రాచీన స్వభావము మనపై ప్రభుత్వము చేయదు ( రోమా 6 : 6-7)
- ప్రాచీన స్వభావమునకు ప్రాధాన్యతనిస్తే అది మనపై ప్రభుత్వము చేయును ( రోమా 6 : 12-13)
- మన ప్రాచీన స్వభావముచే శోధింపబడిదెము ( రోమా 7 : 15).
- మన ప్రాచీన స్వభావమును పాటించవలెనేమోనని భావము కలుగును ( రోమా 7 : 21)
- పరిశుద్ధాత్మ ఎల్లపుడూ మనలను నూతన స్వభావము చేత జీవింపజేయుటకు బలపరచును.

**మనకు మనమే బాధ్యులము :**

- మనము నెమ్మదిగా ఎదుగుతున్నట్లయితే అది మనము మన సొంత శరీరమునకు విధేయత చూపుటవలనే.
- మనము వేగముగా ఎదుగుతున్నట్లయితే అది దేవుని ఆత్మచేత జీవించుటకు మనలను అర్పించుకొనుట వలననే మనము దేవుని కొరకు జీవించుటకు ఒప్పుకొనియున్నామని చెప్పుట లేదు కాని ఆయనను మాత్రమే వెంబడించుట క్రైస్తవులమగుట.

  గలతీ 5 : 24 నందు ఈలాగు చెప్పబడెను " క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేసి యున్నారు."

> "మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయ పూర్వకంగా లోబడిన వారై, పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి ఇందుకు దేవునికి సోత్రము"
>
> (రోమా 6 : 17)

# విభజింపబడిన హృదయము



హృదయ పరీక్ష

మన వివిధమైన అభిరుచులు (మనము యిష్టపడిన మరియు ఆకాంక్షించిన) చేత నిండుకునియున్న మన హృదయముల యందున్న అపవిత్రతను పరిశోధించగలము. మన హృదయము ఈ అభిరుచులను ఉత్పాదించుట వలన దేవుడు యిష్టపడిన వాటికంటే మన కిష్టమైన వాటిని చేయుటకు మన హృదయములను ప్రభావితము చేసుకొను చున్నామని గ్రహించవలయును.

మన హృదయములలో జరుగు ప్రక్రియను గూర్చి ఒక ఉపమానము ద్వారా గ్రహించినట్లయితే విభజింపబడిన హృదయము అను మాటలు చూచి యున్నాము. ఒకటి కంటే ఎక్కువ ఆకాంక్షలను కలిగి యుండుట వలన ఒక్కటైన పరిపూర్ణమైన హృదయము విభజనచెందిన హృదయం.

విభజింపబడిన హృదయం



దేవునిని సంతోషపరచుట అనే ఏకైక పవిత్ర అభిలాష నుండి మన హృదయము విడిపోయినట్లయితే మన హృదయాలు ముక్కలు చేయబడినట్లే ప్రతి విభాగము వివిధమైన ఉద్దేశ్యములచే ప్రత్యేకింపబడును మరియు ప్రతీ విభాగమును మనము యిష్టపడిన మరియు ఎన్నుకొనిన అభిరుచులను అనుసరించుటకు ప్రతిష్ఠించెదము. మన హృదయ అంతరంగములలో దాని బలహీనతలు విభజించుట కష్టతరమగును. అయినా మన అభిరుచులను పరిశోధించవచ్చును. ఆయా అభిరుచులు మన నిత్య జీవితముతో క్రియలు మరియు కోరికల ద్వారా బయల్పరచబడును. ఆ అభిరుచులు మన హృదయపు ఆసక్తి (శ్రద్ధ) మరియు ఆయా విషయాలకు మన జీవితాలలో మనం అందించే సహకారము బయల్పరచును.

పై చూపబడిన ఉపమాన సహితమైన పటమునందు మన జీవితములలో మూడు ముఖ్యమైన అభిరుచులను కలిగియున్నాము. మధ్య భాగము క్రైస్తవునితో దేవుని అధీనమును సూచించుచున్నది. ఇది దేవునికి మరియు ఆయన ఆత్మకు స్పందించే నూతన హృదయము అయివున్నది. మిగతా రెండు విభాగములు రెండు వేర్వేరు దిశలును చూపుచున్నది. ఈ హృదయము విభజన పొందినది. ఇట్టి హృదయముగల మనుజుడు తన జీవితంలో మూడు ప్రధాన ఉద్దేశ్యాలను అనుసరించుచున్నాడు.

**దేవుని కొరకు నిజమైన ప్రేమలేకుండా హృదయము విభజన పొందుట వలన నులివెచ్చని స్థితి కలుగును.**

మరియొక ఉపమానమును గమనించినట్లయితే మనము అనేక విషయాలలో ప్రేమ కలిగియున్న వారమైతే ఒకదాని కంటే వేరొక దానికి ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నట్లని అర్థము. ఒకడు కార్లను ప్రేమించినట్లయితే వాటి గూర్చి అధిక సమయాన్ని మరియు అధిక ధనమును వెచ్చించును. అలాగే ఒకడు కుటుంబాన్ని ప్రేమించినట్లయితే అదిక సమయాన్ని మరియు ధనమును కుటుంబమునకు వెచ్చించును. దేవుని ప్రేమించుట అనగా ఒకడు దేవునికి అధిక సమయమిచ్చుట మరియు ధనాన్ని దేవునికిచ్చుట.

దేవుని ప్రేమించుట




మన జీవితాలలో దేవుని కొరకైన ప్రేమకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని దేవుడు చెప్పుచున్నాడు.

"నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను" ( మార్కు 12 : 30).

దీనిని బట్టి దేవుని కొరకు పవిత్రమైన ప్రేమను పొందుటకు యితరమైన వాటిపై ప్రేమను తొలిగించుకొనవలసి యున్నది.

మనము తరచుగా గ్రుడ్డి వారము మరియు చెవిటి వారమగుచున్నాము. ఏలయనగా మన హృదయ అంతరంగముల యందు మనకున్న అభిరుచుల వలన దేవుడు సంతోష పరచుట లేదని మన మెరుగుదుము. పాపము వలన వచ్చే సమస్యలను మరియు ఇతరులను కూడా కలవరపెట్టును. మనము యింకనూ మన అభిరుచులను కాపాడుకొనుటకు పోరాడుచున్నాము. కావున ఈ అభిరుచులను స్పష్టీకరించవలసియున్నది.

యేసు మనలను విభజింపబడిన ఏ విధమైన అభిరుచులు కలిగియున్న హృదయము కాదుగాని ఆయనకు పరి పూర్ణముగా మన హృదయములను అర్పించమని అడుగుచున్నాడు. వాటిని "పూర్ణతలు"గా వివరించెను.

- పూర్ణ హృదయం
- పూర్ణ ఆత్మ
- పూర్ణ వివేకము
- పూర్ణ బలము

హృదయమనే ఉన్నత స్థలములో దేనికి స్థానమియ్యరాదు

- ఆయన ఆజ్ఞలను అనుసరించుకుండునట్లు కారణమగు ఏవైన చేయరాదు.
- దేవుని ప్రేమించి ఆయన నుండి బాధ్యతలను, వరములను మరియు అభిరుచులను పొందవలెను.

మనము లోకములోనున్న వాటికి ( ఉదాహరణకు కార్లు, కట్టడాలు మొ.) దేవునికి తరువాత స్థానం ఇవ్వవలెను. ఏ సమయాంలోనైనా మనము వాటికి ప్రాధాన్యతనిస్తే మనము ఆత్మీయ వ్యభిచారము చేస్తున్నట్లే.

**ఉదాహరణలు :-**

మనము లోకసంబంధమైన కార్లను ప్రేమించి వాటికి సమయాన్ని, ధనాన్ని వెచ్చించుటకు యిష్టపడిన వారమయితే దేవుడు వాటిని వదలి పెట్టమని అడిగితే వదలి పెట్టుటకు సిద్దముగా సున్నామా? మన క్రియలు దేవుని లేఖనములను వ్యతిరేకించు చున్నవా? దేవునికి విధేయత చూపక పోయినట్లయితే లేఖనమేమి చెప్పుచున్నదనగా

"ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపని వాని యందు దేవుని ప్రేమ యేలాగు నిలచును" (యోహాను 3:17).

బాధలలోనున్న, లేమిలోనున్న మన సహోదర, సహోదరిల యెడల మనము ఎలాంటి శ్రద్ధ వహిస్తున్నాము. జీవించుటకు ధనము అవసరమైయున్న మన సోదరులు, సోదరిలు లోకములో అనేకులు యున్నారు. వారి జీవన వ్యాపారమునకు కొద్దిపాటి పెట్టుబడి ఎంతో లాభమును చేకూర్చును.

కుటుంబ విషయం ఆలోచిస్తే కుటుంబముపై జాగ్రత్త తీసుకొనుట నేటి దినాలలో చాలా అవసరం. చాలామంది కుటుంబాన్ని ప్రేమించుట దేవుని ప్రేమించుట అని బలముగా చెప్పుచున్నారు. దీని భావాన్ని పరిశీలించినట్లయితే

దేవుడు అభిరుచులను గుర్తిస్తున్నాడు. అలాగైతే మన కుటుంబములపై ప్రేమ మరియు జాగ్రత్త తీసుకొనుటకు ఆజ్ఞాపించబడిన వారమైయుండగా, మనము ఆ ఆజ్ఞను ఏలాగు కార్యసాధన చేయుచున్నాము. మన సహవాసము కుటుంబంతోకంటే దేవునితో బలముగా నుండుటయే కాక మన భార్య మరియు పిల్లలుపై ప్రేమ దేవుని యందు విధేయతను తక్కువచేయకూడదు.

దేవుని కంటే ఎక్కువగా మన కుటుంబమును ప్రేమిస్తే మన ఆరాధన అపవిత్రమైనది. మన హృదయము విభజింపబడి నదగును. ఇలాంటి అవిధేయత మరియు ఆయన మార్గములను అనసరించలేని స్థితి విషయములలో మనం పశ్చాత్తాప పడవలసియున్నవారము.

రెండవ ఆజ్ఞ ఏదనగా "నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెననుది రెండవ ఆజ్ఞ"; వీటి కంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదు ( మార్కు 12:31) ప్రేమ అనుమాట యిచ్చట వాడబడెను కాని యిది రెండవ స్థానములో నున్నది. ఈ ప్రేమ మన పొరుగువారి కొరకు, పొరుగువారిని ప్రేమించుట అనేది దేవుడు సూచించిన మార్గమైయుండ వలెను. యిచ్చట తమ్మును తాము ప్రేమించుకొనుట అనే భావము కాదు. ఈ రెండవ ఆజ్ఞ మనలను దేవుని ప్రేమను లోకమునకు అందజేయుటకు నడిపించుచున్నది. ఈ ఆజ్ఞకు ప్రాధాన్యత యివ్వవలెను.

మన హృదయాంతరంగాలను లోతుగా పరీక్షించుకొన్నట్లయితే దేవుడు మనకు సహకరించి, మన హృదయములలో వ్యాధిగ్రస్తమైన భాగములను తొలగించుటకు ఆయన ఒక వైద్యునిగా పనిచేయును.




మనకున్నందటితో దేవుని ప్రేమించుటయే శుద్ధ హృదయము యొక్క భావము. ఆయన ఆజ్ఞలకు మన జీవితములలో అధిక ప్రాధాన్యతనివ్వ వలెను. ఏ ఆశ కూడా ఆయన యెదుట మనలను అవిధేయులుగా చేయరాదు.

ఇలాంటి శుద్ధ హృదయము మనము కలిగియున్నప్పుడు మనకు అధికమైన శక్తి యుండ కు అంతరంగిక కలవరము యుండదు. అన్ని విషయములు స్పష్టమగును. శరీరానుసారమైన మనస్సు తో నిండుకొనెదము.

## శుద్ధ హృదయమును కలిగియున్నామా? ప్రశ్నించుకుందాం...

- జీవితములో మనకున్న గొప్ప ఉద్దేశ్యములు ఏవి?
- మనమేమి సాధించాలని అనుకుంటున్నాము?
- మనం సమయంను ఎలాగు గడుపుచున్నాము?
- మన పిల్లలు గూర్చి ఏలాగు ఆలోచిస్తున్నాం?

ఇలాంటి ప్రశ్నలతో మనలను మనం పరీక్షించుకొనునట్లయితే మనం లోకములో వేటిని ప్రేమించుచున్నామో కనుగొనగలము. మనం దేవుని ప్రేమించుట అనే విషయమునకు సరియైన ఆధారము ఉన్నదా? లేదా అన్నది మనం గమనించవలెను. యోహాను సరియైన ప్రేమ, ప్రవర్తన మరియు సిద్ధాంతమును గూర్చి 1 యోహాను నందు పరిశీలనను గూర్చి యివ్వబడెను.

మన ధనము, సమయము మరియు ఆలోచనలు ఆయన కొరకు ఉపయోగించుట ద్వారా మన ప్రేమ ఆయనపై యుంటున్నాదో లేదో అన్నది మనము పరీక్షించుకొనవలెను. దేవుని కంటే మన ఉద్దేశాలు, ఆశలు, ఆకాంక్షలను ప్రేమిస్తున్నామా? దాచబడిన మన అభిరుచలను కనుగొనలేము. కాని కొన్నింటినైనా కనుగొని యుండవచ్చు. మనకు విగ్రహమనే సమస్య యున్నదని మనం గ్రహించలేక పోవచ్చు కాని సమస్య భయంకరమైనది. మనము యోహాను సలహాను పాటిస్తే జ్ఞానము గలవారమగుదుము.

"చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండా జాగ్రత్తగా నుండుడి" ( 1 యోహాను 5 : 21)

# కఠిన హృదయము

లేఖనములు విభజింపబడిన హృదయమును గూర్చి చెప్పుట లేదు కాని లేఖనములు కఠిన, గ్రుడ్డి మరియు సున్నతిలేని హృదయమును గూర్చి చెప్పుచున్నవి. విభజింపబడిన హృదయము అనుమాట కేవలం మన హృదయము మరియు ఆశలుకు మధ్యగల సంబంధమును వివరించుటకు సహాయపడునట్లు ఉపమాన రీతిగా యిచ్చట వాడబడెను. దీని వలన మన హృదయము కలిగి యుండు అనేక అభిరుచులను కనుగొనగలము. దేవుని ఆజ్ఞలు కంటే అధికముగా ప్రాధాన్యత నిచ్చే అభిరుచులే ఒక విగ్రహములు వలె మన జీవితములోనున్నవి. వాటిని మనము నాశనము చేయవలెను. మనకు కలిగే గొప్ప శ్రమలు ఈ చిన్న చిన్న అభిరుచులు వలననే మనం సంపూర్తిగా గ్రహించలేదు అవి మన హృదయంలో నుండుటవలన అవి మనకు ఆంతరంగిక కలవరమును అధికము చేయును. ఏలయనగా మనలను వాటికి విధేయులుగా చేసుకొనుటకు పోటీపడును. ఉదాహరణలను గమనించినట్లయితే.

మనకు అలసట, వేదన కలవరము మరియు నాశనము అనే లక్షణములు విస్తారమైన అభిరుచుల వలన కలుగును. మనము ఒకే ఒక అభిలాషను కలిగి యుండుటకు రూపింపబడితిమి.







### ఏకైక భక్తి శ్రద్ధ

ఏకైక భక్తి శ్రద్ధ మనలను ధైర్యముతో, నిర్మలత్వముతో మరియు బలముతో జీవించుటకు సహకరించును. మన దృష్టి దేవుడు ఆశించిన దానిపై నుండును.

క్రైస్తవ జీవితం సాధరణమైనదిగా నుండును. ఆయనపై దృష్టియుంచుటవలన ఆయనను, ఆయన రాజ్యమును మరియు ఆయన రాకను వెదకగలము. లేకుంటే మన హృదయములు మరియు మనసులు ఎచ్చటో నుండును.

భక్తిగల క్రైస్తవులు యింకనూ శోధనలు పొందుదురు కాని అట్టివాటికి వారు కలవరము చెందరు. వారు వాటిని సులువుగా జయించెదరు. మనము కూడా జయించవలెను.

### వివిధమైన భక్తి శ్రద్ధలు

అభిరుచులు ఒక దానితో నొకటి పోటీపడును. ప్రతీ అభిరుచి బలము పొందవలెననె ప్రభావము సంపాదించు కొనవలెనని ప్రయత్నించును. అవి విశ్రాంతి నొందవు. అపవిత్రత నాశనమునకు, క్రుంగిపోవుటకును కలిగించును ఏలయనగా అభిరుచులు మనలను మంచి స్వభావము కలిగియుండునట్లు చేయవు. మనము ఒకటి లేదా రెండింటిపై దృష్టించి మిగతా వాటిని నిర్లక్ష్యము చేసెదను. దేవుని యందు ఆత్మీయ జీవిమును నిర్లక్ష్యము చేయుదుమో అప్పుడు ఆత్మీయ నాశనము సంభవించును. దేవునిపై నిజమైన ప్రేమను కలుగుజేయలేని ఈ విభజన పొందిన హృదయము వలన నులివెచ్చని స్థితి కలుగును. మనము వివిధ అవకాశములు పొందుటకు రహస్యంగా ఉంచుకొనిన పాపముల వలన శోధనలు మరింత అధికమగును.

విభజన చెందిన హృదయములు చాలా విషయములలో కఠినమాయెను. మన హృదయములు అంత కఠినమైనవి కావు. కాని మన అభిరుచులు అనేకమైన వాటిమీద ఉంచుకొని యున్నాము. అందువలన హృదయము మరింత అంధకార మాయెను.

మన హృదయములను ఐక్యపరచుకొనుటకు మనము వెంబడించుచున్న అభిరుచుల విషయమై పశ్చాత్తాప పడవలెను. మనము ఆత్మీయ వ్యభిచారమును జరిగించియున్నాము. మనము దేవుని వైపు పశ్చాత్తాపమును, విశ్వాసమును పొందవలెను. దేవుని క్షమాపణ క్రీస్తు రక్తము ద్వారా మనము పొందినట్లయితే మన హృదయములలో దేవుని మార్గములును ఎన్నుకొనగలము. మన హృదయములు దేవుని ఆత్మను పొందుకొనును.

క్రైస్తవులకు మూల పాఠమేమనగా ఒకడు తన అభిరుచులని వేరొక దానిపై యుంచుకొనుట వలన హృదయము అంధకారమగునని జ్ఞాపకము చేసుకొనవలెను. అతడు ఏ సమయంలోనైన వెనుదిరిగి దేవునిపై తన ప్రేమను కేంద్రీకరించవచ్చును.

ఎంతగొప్ప పోరాటము మరియు గొప్ప సంబంధాలు కలిగియున్నగాని మనం దేవుని సేవించినట్లయితే శుద్ధ హృదయమును పొందెదము.

ఈ విధానమును నిర్వర్తించుటకు దేవుడు క్రమశిక్షణ పద్ధతిని (హెబ్రీ 12) వాడునని గ్రహించవలెను. మనం మన జీవితాలలో మంచిగా నుండుటకును మరియు మనలను మంచి పరిణామాలతో గొప్ప చేయుటకును ఆయన క్రమశిక్షణా విధానమును వాడును.

# కలవర పెట్టబడుట

## చిక్కు కొనబడుట? కలవరపడుట? వెనుదిరుగుట?




నూతన నిబంధనా విశ్వాసులు దేవుని మహిమకరమైన దర్శనమును పోగొట్టుకొనుచున్నారు. వారు వారి ప్రాచీన మార్గములోనికి వెళ్ళుచున్నారు. హెబ్రీ పత్రికనందు పౌలు వారి యెదుట పందెపు రంగమునుంచెను. ఈ పందెము దేవుని శక్తిని మరియు ఆయన గొప్పదనాన్ని మనం గ్రహించుటకు సహకరించును. ఒక సమస్యను గమనించినట్లయితే ;

✣ **సమస్య :** "ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నందున మనము కూడా ప్రతిభారమును, సులువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు మన యెదుట నుంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" ( హెబ్రీ 12:1)

మన చుట్టూ సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నాగాని మనము వెనుకకు మరల్చబడే అవకాశమున్నది. "పాపము" భారముగా వర్ణించపబడెను. "పాపము" పరుగెత్తువారి కాళ్ళకు చిక్కులు పెట్టునదిగా వర్ణింపబడెను.. "పాపము" దేవుని జీవము, మరణము మరియు పునరుత్తానము నుండి క్రైస్తవుని దూర పరచు చున్నది.

పాపమును గూర్చి తప్పుడు బోధలు ఎన్నోగలవు. శరీరము వలన కలిగే ఈ పాపము మనలను తొట్రిల్లు వారముగా చేయుచున్నది. మనలో చాలా మంది నాయకులు, సేవకులు పాపముతో పడిపోవుట మనం చూడగలము.

మనము కూడా మనస్సుతోపాటు విశ్రాంతి తీసుకునే శరీరమును కలిగి యున్నావారము. శరీరము పోషింపబడుటకు వేడుకొనును. శరీరము ఏమి ఫరవాలేదని మాట్లాడును. చిన్నదేకదా అని ఒప్పించును. ప్రతీవారు ఈ అనుభవమును కలిగియుంటున్నారు. ఇది చాలా చిన్న విషయము. ఒక చిన్న భారము పరిగెత్తు వాని పాదమునకు కట్టబడితే పరుగులో తేడా ఏమి యుండకపోవచ్చును. ఏలయనగా అతడు నిపుణుడు మరియు బలవంతుడు కావచ్చు. అయినప్పటికి అధిక భారము అతనిని కృంగజేయును. ఒకని పాదము చిక్కు కొనుటకు అధికమైన వల అవసరములేదు. చిన్నది మాత్రమే ఒకనిని ఆపివేయుటకు, తొట్రిల్ల జేయుటకు కారణమగును. ఒకప్పుడు నాటిన చిన్న విత్తనమే మహా వృక్షమగును.

ఈ హెచ్చరిక పరుగులోనున్న వారికే. దేవుడు పందెము నుండి తొలగిపోయిన వారికిని లేదా పడిపోయిన వారిని హెచ్చరించుట లేదు. ఈ హెచ్చరిక మనము చిక్కుల నుండి తప్పించుకొనుటకు యివ్వబడెను.

✣ **పరిష్కారము :-** "విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు" (హెబ్రీ 12:2).

పందెము పూర్తిచేసి, అన్నిటినీ సహించి మరియు పవిత్ర హృదయమును కలిగియున్న యేసు తట్టు మనము చూడవలసినవారై యున్నాము. ఆయన మనలో నున్న కలవరమును పోగొట్టి మనలో క్రియ జరిగించుటకు సిద్ధముగా నున్నాడు. ఈ అధ్యాయము తరువాత వచనములలో మనము పవిత్రత అనే గురిని చేరుటకు దేవుడు ఏర్పరచిన క్రమ శిక్షణను చూడగలము. మనము పవిత్రముగా ఎదుగుటకు ఈ క్రమ శిక్షణ మన మేలు కొరకే. గురి చేరికొనే ఆకాంక్ష మనలో లేకుంటే మనము పడిపోవుదుము.

ఈ పందెపు రంగమును పూర్తిచేయుటకు యేసును మన నేత్రములయెదుట మరియు హృదయములలో కలిగి యుండవలెను. 14వ వచనంలో పౌలు చెప్పినదేమనగా "పరిశుద్ధత కలిగి యుండుటకు ప్రయత్నించుడి పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు" మన జీవితములలో ఎదుర్కొన్న కలవరమును అనగా చిక్కులు మనకు విజయమును కలుగజేయకుండా చేయును. పరిశుద్ధత యిలాంటి విషయములలో మన అభిరుచులను తొలగించును లేకుంటే అవి మనలను చిక్కులు పెట్టును.

ఈ పరిష్కారము యితర అభిరుచులను నిలుపుచేయుట లేదు. ఇవి ఉప్పొంగుచు మన కాళ్ళను పట్టుకుని మనతోనే యుండును. అయిననూ మన లోక సంబంధమైన మరియు శరీరానుసారమైన అభిరుచులను మనం నిలిపివేయాలి. కానీ యిది చాలదు. మనము బంధింపబడెదము. మహిమాస్వరూపుడగు దేవునిపై మన దృష్టిని నిలుపు కొనుటయే మన నిరీక్షణ అయివుంటున్నది. దీని భావమేమనగా దేవునిపై మనం శ్రద్ధ యుంచాలి. ఆయన ముఖ దర్శనముచే ఆశను తీర్చుకొనుటకును ఆయన కనికరమును పొందకొనుటకును, ఆయన కృపచే కదిలింపబడుటకును, ఆయన మాటలకు స్పందింపబడుటకును మనము అనుకూలముగా నుండవలెను. యేసుపై సంపూర్తిగ ప్రేమను మనము కలిగుండవలెను, అలాగైతే జీవితములో మిగతా అభిరుచులు వాటి ఆకర్షణను పోగొట్టుకొనును. అప్పుడు మనం యేసును మాత్రమే ప్రేమించగలము.

సమస్య మనకు సమీపంలో నుండును మరియు మనలను నాశనము చేయజూచును కాని విజయము పొందిన వారు వారి హృదయాలలో యేసును కలిగియుండిరి. ఆయన మనలను గురి యొద్దకు చేర్చుటయేకాక ఆయన మనతో జీవించును మనము పవిత్ర హృదయముతో దేవుని వెదుకవలెను. మన నేత్రములను యేసుపై నుంచినట్లయితే మన శరీరముపైయున్న భారములు ఒకటి దాని తరువాత ఒకటిగా దూరమగును.